Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
# తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
స్పాట్ ఎడిషన్
epaper.telanganaveena.com హైదరాబాద్ శుక్రవారం 28.06.2024

# పార్లమెంట్‌ను తాకిన నీట్ నేడు సభలో చర్చ



తెలంగాణవీణ,జాతీయం

పార్లమెంట్ సమావేశాలు నేడు(ఐదో రోజు) కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా ఈరోజు సభలో ప్రతిపక్షాలు 'నీట్' అంశంపై చర్చించే అవకాశం ఉంది. నీట్ పరీక్ష పేపర్ లీక్ విషయంలో ప్రభుత్వంపై విరుచుకుపడే ఛాన్స్ ఉంది.సమాచారం మేరకు.. ఉభయ సభలలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో ప్రతిపక్షాలు నీట్ అంశాన్ని లేవనెత్తే అవకాశం ఉంది. శుక్రవారం లోక్‌సభలో ప్రతిపక్షాలు నీట్ అంశాన్ని ప్రస్తావిస్తే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమాధానం ఇవ్వనున్నారు. ఇక, నిన్న ఇండియా కూటమి నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కూటమి నేతలు మాట్లాడుతూ.. ఇది ప్రభుత్వం స్పందించాల్సిన సమయం. మేము నీట్ అంశంపై చర్చ కోసం కట్టుబడి ఉన్నాము అంటూ వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు కూడా లోక్‌సభ సభ్యులు ప్రమాణం సందర్భంగా సభలో ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేశారు. ఎన్డీయే కూటమి సభ్యులు ప్రమాణానికి వెళ్తున్న సమయంలో నీట్.. నీట్.. అంటూ నినాదాలు చేశారు. ఇదిలాఉండగా.. నీట్ పేపర్ లీక్ అంశంపై దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. భారీ సంఖ్యలో విద్యార్థులు నిరసనలు తెలుపుతున్నారు.

# ముఖ్యమంత్రి వరంగల్ పర్యటన వాయిదా

తెలంగాణవీణ, వరంగల్

* ఇంకా ఢిల్లీలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
* ఈరోజు వరంగల్ పర్యటన రేపటికి వాయిదా
* నేడు జరగాల్సిన కార్యక్రమాలు యధావిధిగా రేపటికి వాయిదా



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంకా ఢిల్లీలోనే ఉన్నారు. ఈ క్రమంలో.. ఈరోజు వరంగల్ పర్యటన రేపటికి వాయిదా పడింది. నేడు జరగాల్సిన కార్యక్రమాలు యధావిధిగా రేపటికి వాయిదా పడ్డాయి. షెడ్యూల్ ప్రకారం.. సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం వరంగల్‌లో పర్యటించాల్సి ఉంది. మధ్యాహ్నం 1:30కి టెక్స్‌టైల్ పార్క్‌కు చేరుకుని, అనంతరం 2:10కి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి పనులను పరిశీలించాల్సి ఉంది. ఓరుగల్లులో మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించడంతో పాటు సాయంత్రం వరంగల్ మున్సిపల్ అధికారులతో సమీక్ష జరపాల్సి ఉంది. అయితే, సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు

## పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో పవన్ సమీక్ష సమావేశం



తెలంగాణవీణ, హైదరాబాద్

ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళగిరిలోని తన నివాసంలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వివిధ శాఖల్లో నిధుల వినియోగం, ఆ శాఖల్లో చేపట్టిన పనుల ప్రస్తుత స్థితిపై సమీక్ష నిర్వహిస్తున్నారు.

# ఢిల్లీలో భారీ వర్షాలు.. ఎయిర్‌పోర్టులో కూలిన టెర్మినల్ పైకప్పు.. ఒకరు మృతి 30 మందికి గాయాలు

తెలంగాణవీణ,జాతీయం

ఢిల్లీలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఇందిరాగాంధీ విమానాశ్రయంలోని టెర్మినల్ 1లో కొంత పైకప్పు భాగం కూప్ప కూలింది. ప్రమాదంలో ఒకరు మృతి చెందగా.. 8 మంది గాయపడ్డారు. స్పాట్‌లో ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదంలో పైకప్పు కింది పార్క్ చేసిన అనేక వాహనాలు కూడా ధ్వంసమయ్యాయి. ప్రమాదం కారణంగా పలు విమానాలు రద్దు చేశారు.. ఘటనపై కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. ఢిల్లీ విమానాశ్రయంలో వ్యక్తిగతంగా తాను పర్యవేక్షిస్తున్నట్టు చెప్పారు. క్షతగాత్రులకు చికిత్స కొనసాగుతోందని అని ట్వీట్ చేశారు. టెర్మినల్–1 దగ్గర సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మధ్యాహ్నం 2 వరకు టెర్మినల్–1 నుంచి డిపార్చర్‌కు బ్రేక్ ఇచ్చారు. పునరుద్ధరణ పనుల అనంతరం సర్వీసులను కొనసాగించనున్నారు.





# కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం..

## ఆగివున్న లారీని ఢీకొట్టిన టెంపో.. 13 మంది దుర్మరణం



తెలంగాణవీణ,జాతీయం

* హవేరీ జిల్లాలో పూణె–బెంగళూరు రహదారిపై ఘటన
* ఆలయాల సందర్శనకు వెళ్లి వస్తుండగా విషాదం
* మృతుల్లో ఇద్దరు చిన్నారులు
* తీవ్రంగా గాయపడిన మరో నలుగురు.

కర్ణాటకలోని హవేరీ జిల్లాలో ఈ తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 13 మంది ప్రాణాలు కోల్పోయారు. కొందరు భక్తులు టెంపోలో బెళగావిలోని ఆలయాలు దర్శించుకుని వస్తుండగా గుండెనహల్లి సమీపంలో పూణె–బెంగళూరు జాతీయ రహదారిపై ఈ ప్రమాదం జరిగింది.ఆగివున్న లారీని టెంపో బలంగా ఢీకొట్టడంతో 13 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు. మృతులను షిమోగా జిల్లా భద్రవతి తాలూకాలోని ఎమ్మినిహట్టి గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు.ప్రమాద తీవ్రతకు కొన్ని మృతదేహాలు టెంపోలో చిక్కుకుపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని అతికష్టం మీద మృతదేహాలను వెలికి తీశారు. తీవ్రంగా గాయపడిన నలుగురిని ఆసుపత్రికి తరలించారు.

# సి ఆర్ పి సి రూల్స్ ఇక మరింత కఠినం అప్‌డేట్ అయిన ఐపీసీ సెక్షన్స్.

తెలంగాణవీణ,జాతీయం

: కాలం మారింది. కాలంతో పాటు నేరాలు జరిగే తీరు మారింది. కాకపోతే పాత కాలం నాటి చట్టాలకే కాలం చెల్లింది. ఇప్పుడు జరుగుతున్న నేరాలకు బ్రిటిష్ కాలం నాటి చట్టాల అమలుతో కఠిన శిక్ష పడటం లేదు. అందుకే కొత్త చట్టాలను తీసుకొచ్చింది కేంద్రప్రభుత్వం. ఇప్పటివరకు అమలులో ఉన్న పాత చట్టాలు భారతీయ శిక్షాస్మృతి–1880, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్– 1872, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్–1973 స్థానంలో కొత్త చట్టాలు తీసుకొచ్చేసింది. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అనే కొత్త చట్టాలు జూలై 1 నుంచి అమలు చేసేందుకు రెడీ అయింది కేంద్ర ప్రభుత్వం.



## ఢిల్లీ విమానాశ్రయ పైకప్పుకూలిన ఘటనపై బీఆర్ఎస్ చురకలు

* ఈ ఘనటపై 'ఎక్స్' వేదికగా స్పందించిన బీఆర్ఎస్
* మోదీ ఎన్నికల ప్రచార స్టంట్ ఇలా మిస్‌ఫైర్ అయిందంటూ విమర్శ
* ఒక వ్యక్తి తన ప్రచార ఆర్భాటం కోసం చేసిన తొందరపాటు చర్యగా పేర్కొన్న గులాబీ పార్టీ